## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్థిని




**నెల్లూరు, జులై9 ప్రభాతవార్త**-విద్య రాష్ట్ర రోలర్‌స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల తిరుపతి లో నిర్వహించిన జోనల్ స్థాయి రాంకింగ్ స్కేటింగ్ పోటీల్లో నెల్లూరు నగరంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాల విద్యార్థిని ఎస్.జస్మిత రింక్3, రోడ్2లో వెండి పతకం, రింక్2లో కాంస్య పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థినికి అభినందన కార్యక్రమాన్ని ఏరా ్పటుచేశారు. విద్యాసం స్థల జిఎం రామూర్తి నాయుడు విద్యార్థినికి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. రాష్ట్రస్థాయి పోటీ లోకూడా జస్మిత విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఆనం 72 వ జన్మదిన వేడుకలు



**సంగం జులై 10 ప్రభాతవార్త** దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలను సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట కేకును కట్ చేసి అభిమానులు ప్రసాద్‌రెడ్డికి తినిపించారు. అనంతరం ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు అభివృద్ధికి నిర్వచనం ఆనం రామనారాయణరెడ్డి అని కొనియాడారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన నాయకులు సింహపురి ముద్దు బిడ్డ అని కొనియాడారు. రానున్న రోజులలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో ఆత్మకూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశంసించారు. ఆయనకు భగవంతుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన కాంక్షించా రు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గామప్రజలు, ఆనం అభిమానులు పాల్గొన్నారు.

## రాళ్లమిట్టలో కొనసాగుతున్న పోలీస్ పికెట్

**కోవూరు జూలై 9 ప్రభాతవార్త** : పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్టలో మంగళవారం ఇరువర్గాల ఘర్షణ వాతావరణం కారణంగా నాగరాజు అనే వ్యక్తి మృతిచెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా మృతుని బంధువులు ఆ ప్రాంతంలో గందరగోళవాతావరణం సృష్టించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మేరకు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతాన్ని బుధవారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ , సిబ్బందితో కలిసి పరిశీలించి గ్రామస్తులకు ధైర్యం చెప్పారు.

## ఇళ్లలో దొంగతనాలు చేయడంలో ఆరితేరిన దొంగ అరెస్టు

### రూ. 2.79 లక్షల సొత్తు స్వాధీనం



**నెల్లూరు క్రైం, జులై 10, ప్రభాతవార్త** తాళాలు పగలగొట్టి ఇళ్లలో దొంగతనాలు చేయడంలో ఆరితేరిన దొంగను బాలాజీ నగర్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు రూ. 2.79 లక్షల విలువచేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన వివరాలను బాలాజీ నగర్ సిఐ వీరా నయక్ బుధవారం వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు స్థానిక సిఆర్‌పి డొంకకు చెందిన షేక్ అబ్దుల్లా చిన్నతనం నుండే నేర ప్రవృత్తికి అలవాటు పడి దొంగతనాల బాట పట్టాడు. చిన్నతనంలో జువైనల్ హోమ్‌కి వెళ్ళినప్పటికీ అతనిలో మార్పు రాలేదు. పెరిగి పెద్దయ్యాక జల్సాలకు చెడు వ్యసనాలకు బానిసై తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. ఈ క్రమంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటి తాళాలు పగలకొట్టి ఇళ్లలో చోరిలు జరిగిన బాలాజీ నగర్ వీరా నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది దృష్టి పెట్టారు. ఈ క్రమంలో తాను దోచుకున్న నగలను చెన్నైలో అమ్ముకునేందుకు చింతా రెడ్డిపాలెం రోడ్డు వద్ద కోసం ఎదురుచూస్తున్న అబ్దుల్లాని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 18 కమ్మలు, రెండు బంగారు చెంప సరాలు, ఒక బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన సిఐ వీరా నాయక్‌తో పాటు బాలాజీ నగర్ ఎస్‌ఐలు ఎం.సుభాని, విజయ్ శ్రీనివాస్, ఏఎస్‌ఐ శ్రీనివాసరాజు, హెడ్ కానిస్టేబుళ్ళు కెవి సుధాకర్, సిహెచ్ శివ కుమార్, సిహెచ్ రమేష్, వెంకటరావు, కానిస్టేబుళ్ల శ్రీహరి, ప్రసాద్, సాయి కిషోర్, తిరుపతిలను ఎస్పి అభినందించారు.

## ఘనంగా 'ఆనం' జన్మదినవేడుకలు



**మర్రిపాడు, జులై10, ప్రభాతవార్త** : మండలంలోని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయ ణరెడ్డి 72వ జన్మదిన వేడుకలను అరిక పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఈసందర్భంగా కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని ఇసకపల్లిలో నూతన వాటర్ ప్లాంట్‌ను టిడిపి మండల మాజీ అధ్యక్షుడు శాఖమూరి నారాయణ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మధుసూధన్‌రెడ్డి, గుర్రం నాగేశ్వరరావ్, దుద్దుగుంట జయరాంరెడ్డి, గుమ్మరవీంద్రారెడ్డి, టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు

**చేజర్ల జులై 10 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి జన్మదిన వేడుకల బుధవారం అట్టహాసం టిడిపినాయకులు, అభిమానులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్‌సెంటర్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహాం వద్ద భారీ కేకు కట్ చేసి తెలుగుదేశం నాయకులు సంబరాలు జరుపుకున్నారు స్వీట్లు పంపిణి చేసి ఆనం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల సీనియర్‌నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, మండల అద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అద్యక్షులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి, టిడిపి నాయకులు రావి కృష్ణారెడ్డి, అరవగోపిరెడ్డి, బిజెపినాయకులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి, బత్తలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన యూనివర్సిడీ పీడీ



**క ందుకూరు/వలేటివారిపాలెం జూలై 10 ప్రభాతవార్త,** ఆంధ్రకేసరి యూనివర్సి టీ పీడీ సయ్యద్ ఆసీ ఫ్ ఉద్దీన్ బుధ వారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వంరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందచేశారు .నియో జకవర్గ ప్రజల ఆకాంక్షమేరకు అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు అమలు కానున్నట్లు పీడీ ఆశాభావం వ్యక్తం చేశారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## శాకాంబరి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో ఆషాఢ మాస బుధవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి శాకాంబరి అలంకారంను అత్యంత భక్తిశ్రద్ధలతో అలం కరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# కలసికట్టుగా కష్టపడదాం

**ఆత్మకూరు, జులై10, ప్రభాతవార్త** : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని కోల్పోయిందని అందరూ కలసికట్టుగా కష్టపడడం ద్వారా మళ్ళీ ప్రభుత్వాన్ని సాధించుకోవచ్చని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,, మేరిగ మురళీధర్, బల్లి కళ్యాణచక్రవర్తి , జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పలు నియోజకవర్గాల వైసిపి ఇన్‌చార్జులు ఎం.డి.ఖలీల్, మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందజేసి ఎక్కడో చిన్న లోపాల వలన ప్రభుత్వాన్ని కోల్పోయామని దీంతో నాయకులు కార్యకర్తలు కొంచెం డీలాపడ్డారని ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం జిల్లాలోని అందరం ఎ వైసిపి నాయకులందరం సమిష్టిగా కార్యాచరణ సిద్ధం చేసి ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తు న్నామన్నారు. సమిష్టి కార్యాచరణ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయవచ్చున్నారు. ఎవరికైనా గొడవలు జరిగినా , విధ్వంశాలు జరిగినా , శిలాఫలకాలు ధ్వంసం చేసినా గుర్తుపెట్టుకొని వారిచేత మళ్ళీ కట్టించేలా చర్యలు చేపడతామని, జిల్లా వైసిపి కలిసికట్టుగా ఉండి ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట ఆలుడతూ నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉందని గెలుపోటములు



### మళ్ళీ ప్రభుత్వాన్ని సాధించుకుందాం : మాజీ మంత్రి కాకాణి



సాధారణమేనన్నారు. తమ తండ్రి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి నాలుగుసార్లు ఎంపిగా విజయం సాధించినా రెండు సార్లు ఓటమి చెందారు. తమ బాబాయ్ చంద్రశేఖర్‌రెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారని, మూడుసార్లు ఓటమి చెందారన్నారు. తమ కుటుంబం నాలుగు దశాబ్దాల రాజకీయాల్లో న్యాయం కోసమే పని చేసిందన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గా అభివృద్ధికోసం పనిచేశారని ఈ ఓటమితో మరింతగా నేర్చుకునేందుకు అవకాశం దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసిపి నాయకులపై రకరకాలుగా కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది ఏమాత్రం సహించమన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం జిల్లా పార్టీ కార్యాలయంలో న్యాయపరంగా అవసరమైన చర్యలు తీసుకునేందుకు న్యాయవాదులను, రెవెన్యూ ఎరంగా అవసరమైన వాటికోసం రిటైర్డ్ తహసిల్దార్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అనంతరం ప్రనతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని గతంలో తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డిపై పుల్లనీళ్ళపల్లిలో దాడి జరిగిందని ఆయన మంత్రి అయ్యాక కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధికోస ం వైసిపి నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం తాను బాధ్యత తీసుకుంటున్నానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటామన్నారు. నియోజకవర్గంలోని వైసిపి ఎం పిపిలు, జడ్పీటిసిలు, మండల కన్వీనర్లు, పార్టీ అభిమానులు , అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్ట్






**నెల్లూరు క్రైం, జులై 10, ప్రభాతవార్త** నెల్లూరును గంజాయి రహిత జిల్లాగా తీసుకురావడంలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాల పోలీసులు గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనే నవాబుపేట సిఐ బాబి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఐదుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంఘటన సంబంధించిన వివరాలను బుధవారం ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య వెల్లడించారు. ఆమె తెలిపి సమాచారం మేరకు కోవూరుకు చెందిన షేక్ ఇర్ఫాన్, నెల్లూరు నగరానికి చెందిన షేక్ నాయబ్, ఈగవినయ్, సయ్యద్ గుల్షన్, షేక్ షాహిద్‌లు, ఏజెన్సీ ప్రాంతంలో గంజయిని కొనుగోలు చేసి తీసుకొచ్చి ఎలా జరుపుతుంటారు. నెల్లూరు నగరంలో పాటు ఇతర ప్రాంతాల్లో చిన్నారులను యువతను గంజాయికి బానిసగా చేసి లాభాలు గడిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిరోధక చర్యలకు ఉపక్రమించింది. ఈ గంజాయి అక్రమ రవాణా ముఠాను పోలీసులు పట్టుకున్నారు. స్నేహితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ బాబీతో పాటు ఎస్‌ఐలు చంద్రావతి, రెహమాన్, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## బుచ్చి డాబాలు,హోటల్స్ ఆహార భద్రత అధికారులు తనిఖీలు



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో పలుడాబాలు, హోటళ్ళను బుధవారం ఆహార భద్రత అధికారిణి నీరజ, మున్సిపల్ కమీషనర్ రమణబాబు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని డాబాలలో అపరిశుభ్ర వాతావరణం చూసి అధికారులు నివ్వెరపోయారు. రకరకాల మాసాలు కలిపి ఉండడం శుచి, శుభ్రత, నాణ్యత లేని ఆహారం చూసి ఖంగుతిన్నారు. చికెన్‌లో రంగులు కలిపి ఉండడం, వంటగదిలో ఎలుకలు ఇష్టాను సారంగా తిరుగుతుండడం ఇవ్వన్ని చూసి అధికారులు డాబా నిర్వాహకులపై ఆగ్రహాం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణబాబు మాట్లాడుతు ఏ ఒక్క డాబాకు, హాటల్‌కి పుడ్‌లైసెన్స్ లేదని అన్నారు. అందరికి నోటిసులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఆహారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే జరిమానాతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## గురుకుల (ఈఎంఆర్‌ఎస్) పాఠశాల సమస్యల పరిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు జూలై 10 ప్రభాతవార్త:** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొడవలూరు మండలం, చంద్రశేఖరపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడేన్షియల్ స్కూల్ నందు బు దవారం విద్యార్థుల సమస్యలను పరిష్కరించారు. గురుకుల పాఠశాలలో అధిక శాతం మంది అధ్యాపకులు నార్త్ ఇండియన్స్ కావడం వారు విద్యార్థులకు సరిగా స్పందించే వారు కాదు అని, ప్రిన్సిపాల్, అధ్యాపకులు హిందీలో మాట్టాడుతుండడంతో విద్యార్థులు సరిగా స్పందించేవారు కాదు అని, అదేవిధంగా వారు ఎం చెబుతున్నారో కూడా పిల్లలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది వారు తెలిపారు. గురుకుల పాఠశాల భోజనం నాణ్యత కూడా సరిగా లేని విషయాలు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి వచ్చిందని ఒ ప్రకటనలో తెలిపారు. వెంటనే స్పందించి అమె ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్‌తో మాట్లాడి వెంటనే జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో చర్చించి పాఠశాలలో 7మంది గెస్ట్ ఫ్యాకల్టీని నియమించారు. భోజనం నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలను పరిష్కరించడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషాని వ్యక్తం చేశారు. సమస్యలపై వెంటనే స్పందించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని విద్యార్దులు వారి తల్లిదండ్రులు ప్రతేక దన్యవాదాలు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా జరుపుకునేది మొహారం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త** మొహారం వేడుకలలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం పెనుబల్లి గ్రామంలో దర్గా వద్ద (పీర్లచావిడి) వద్ద మొట్టమొదటి రోజు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పేదలకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు మొహరం వేడుకలు కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తారని ఆమెతెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా గెలిపించారు. ఈ గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం నెలరోజులు మాత్రమే అయింది. సంక్షేమం, అభివృద్ధి రెండు సమానంగా చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో పెన్షన్లకు సంబందించిన యాప్ ప్రారంభం అవుతుంది. అర్హులైన వారందరు సచివాయాలలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. మా గెలుపుకోసం కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొందరు అభిమానులు ఆమెకు చిత్రపటం బహుకరించారు. ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ ఆమెను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బత్తలహరికృష్ణా, తిరువాయిపాటి నందకుమార్, కె. హరికుమార్‌రెడ్డి, మైనార్టీనాయకులు బచ్చా భాయి, పెనుబల్లి నాయకులు గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, తాతా సురేంద్ర, కోసూరు గోపి, కె .నరేష్, కె .సుబ్బయ్య, జి.సుధాకరయ్య, మధు, మహేంద్ర, రవీంద్ర, హరికృష్ణా, మైనార్టీనాయకులు ఎస్‌కె రియాజ్, ఎస్‌కె సలీం, ఎస్‌కె అల్లాబక్ష్, ఎస్‌కె జమీద్, ఎస్‌కె నాయబ్ రసూల్, ఎస్‌కె భాషాభాయ్ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**చేజర్ల జులై 10 ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానం అని మండలంలోని మడపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువసేన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మడపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈరక్తదాన శిబిరంలో పలువురు యువకులు గ్రామస్తులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. సుమారు 25 యూనిట్లు రక్తదానం చేశారు. అనంతరం కేకు కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మల్లవరపు నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, యువత హరిష్ చౌదరి, కిషోర్‌రెడ్డి, అశోక్ కుమార్, శివారెడ్డి, బిజెపినాయకులు గుండాల విజయభాస్కర్‌రెడ్డి, బత్తలకృష్ణయ్య, అరవ గోపిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## కావలి ఆర్డీవో శీనానాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కావలి ఎమ్మెల్యే



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ వి.కె.శీనానాయక్‌కు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం టిడిపి నేతలతో ఎమ్మెల్యే కావ్య ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యే కావ్య జన్మదిన కేక్‌ను ఆర్డీవోకు తినిపించారు. ఎమ్మెల్యే స్వయంగా టిడిపి నేతలతో తరలివచ్చి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్‌కు దగ్గరుండి జన్మదిన వేడుకలు జరిపించడంతో ఆర్డీవో ఆనందానికి అవధులు లేకుండాపోయియి. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ వెంకట రమణ, తహశీల్దార్ నగేష్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు పమిడి రవికుమార్ చౌదరి, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, కండ్లగుంట మధుబాబునాయుడు, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, పోతుగంటి శ్రీకాంత్, నాయుడు రాంప్రసాద్, రెవెన్యూ ఉద్యోగులు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నేత మక్కిన హరిబాబు ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** కావలి పట్టణ 31వ వార్డు టిడిపి నేత మక్కిన హరిబాబు ఉత్తరక్రియలలో బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. హరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు, మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, నాయుడు రాంప్రసాద్, తదితర టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో ఘనంగా "ఆనం" జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, జులై10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ దర్గా లో చాదర్లు పూలదుప్పట్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలుసొసైటీ మాజీ ఛైర్మెన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, ఏఎస్‌పేట సర్పంచ్ షేక్ జిలానీబాషా, నాయకులు పులిమి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభుర్యలు షేక్ షబ్బీర్‌బాషా, ఏలూరు మాల్యాద్రినాయుడు, దేవరాల హజరత్తయ్య, షేక్ ఖాదర్‌బాషా, అల్లంపాటి మాధవరెడ్డి, వాకిచర్ల బాబు, బిట్-2 ఎంపిటిసి సభ్యురాలి భర్త షేక్ అఫ్జల్, డాక్టర్ షేక్ ఖాజామియా, నీలం గోవిందయ్య, అల్లంపాటి సుబ్బారెడ్డి, కల్లూరు రవీందర్‌రెడ్డి, కంచర్ల జనార్ధన్‌నాయుడు, అల్లంపాటి కృష్ణారెడ్డి, పటాన్ అస్లాంఖాన్, మహబూబ్‌బాషా, షకీల్ అమ్మద్, యస్దానిబాషా , నజీర్ అహ్మద్ , షేక్ వసీం తదితరులు పాల్గొన్నారు.

## ఐహెచ్‌హెచ్‌ఎల్ గ్రామ సర్వేత్వరగా పూర్తి చేయాలి.



**కొడవలూరు జూలై 10 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవా రం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో స మావే శాన్ని ఎంపిడీవో ప్రద్యుమ్న కుమార్ ఏర్పాటు చేయటం జరిగింది. అయన ఐహెచ్‌హెచ్‌ఎల్ గ్రామ సర్వేత్వరగా పూర్తి చేయాలని అదేశించడమైనది. ఈ కార్యక్రమంలో ఇవో, పిఆర్, అండ్ ఆర్‌డి, ఏఇ ఆర్‌డబ్ల్యుఎస్ రమేష్, ఎంఆర్‌సి మనోజ్‌కుమర్ పాల్గోన్నారు.

## రిజిష్టర్ల మెయింటింగ్ సక్రమంగా జరగాలి.



**కలిగిరి, జులైప్రభాతవార్త;** సచివాలయాల్లో పనిచేసే శిబ్బంది రిజిష్టర్లర్లు అన్ని సక్రమంగా ఉండేవిదంగా చూసుకోవాలని కలిగిరి యంపిడిఓ రంగసుబ్బ రాయుడుతెలిపారు. బుదవారం మండలంలోని కలిగిరి, 1,2సచివాలయాలను, అదేవిదంగా వెలగపాడు సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా సచివాలయాల్లోని రికార్డులను సరిచూశారు. అనంతరం శిబ్బంది పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డుల పర్యవేక్షణ, సచివాలయాలకు వచ్చే ప్రజలకు చేసిన పనులగురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయ శిబ్బంది డ్రస్‌కోడ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం యంపిడిఓ కార్యాలయంలో యన్నార్ ఐశిబ్బంది, పీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమైన యంపిడిఓ ఇచ్చిన పనుల్లో పురోగతి, కూలీలకు పనికల్పించుటపై అనేక సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాసులు, తదితరులుపాల్గొన్నారు.

## సహకార బ్యాంక్ సేవల్ని ఉపయోగించుకోండి

**జలదంకి, జులై10, ప్రభాతవార్త:** మన ప్రాంతం ఎక్కువగ వ్యవసాయ ఆధారితమైనది అయినందున సహకార బ్యాంక్ సేవల్ని ఉపయోగించుకొనిలాభపడాలని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. జలదంకిలో నూతనంగ నిర్మించిన జిల్లా సహకారబ్యాంక్‌జలదంకిశాఖ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగ మాట్లాడుతు రైతాంగం తమ ఆర్దిక అవసరాలకు రుణాలు, పొదుపు కై ఖాతాలు వంటివాటికి ఈబ్యాంక్ అన్నివిదాల సరైనదని తెలిపారు. దానికితోడు బ్యాంక్ పరిధిలో ఖాతాదారులకు ప్రోత్సాహన్నిచ్చే పలు రాకాలపదకాలు కూడా ప్రవేశపెట్టి వున్నందున అందరు దీనిలో డిపాజిట్ దారులుగ వుండేందుకు ముందుకురావాలన్నారు. నియోజక వర్గంలో ఇప్పటివరకు ఉదయగిరి, వింజమూరులలో మాత్రమే నెలకొల్పారని తాజాగ జలదంకిలో ప్రారంభించడం శుభపరిణా మన్నారు. అంతకుముందు మండలల కూటమి నేతలు కార్యకర్తలు అభిమానులు, బ్యాంక్ అధికా రులు, సిబ్బంది ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. అందరి హర్షద్వానాల మద్యఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. నాబార్డు నిధులు 45లక్షలతో కాంట్రాక్టర్ ఆలూరు లక్ష్మీనరసారెడ్డి ఈభవనాన్ని నిర్మించి సకాలంలో అందజేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సిఇఓ శ్రీనివాసులు, జిఎం సరిత, ఎజిఎం దయాకర్‌రెడ్డి, మేనేజర్‌గాయత్రిలతోపాటు, మండల టిడిపి మండల అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, సీనియర్‌నేత జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డిజనసేన నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య, డాక్టర్ నిమ్మకాయల మురళి, గంటా అశోక్, బిజెపి మండలాధ్యక్షుడు కంచర్ల శరత్ బాబుతదితర నేతలు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీల డిమాండ్స్‌డే సందర్భంగా ధర్నా




**ఉలవపాడు, జులై 10, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జులై 10న అంగన్‌వాడీల కోర్కెల దినోత్సవం సందర్భంగా ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ చంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సీహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న జీవీబీ కుమార్ మాట్లాడుతూ 42 రోజుల అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను జులై నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే అమలుకు పూనుకోవాలని కోరారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ స్థాయిలో అక్కడక్కడ వేదింపులు వస్తున్నాయని, తక్షణమే ఆపాలని కోరారు. ఐదో తరగతి లోపు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌లోనే చేర్చాలనే జీవో ఇవ్వడం ద్వారా అంగన్‌వాడీ సెంటర్‌లు బలోపేతం చేర్చాలనే జీవో ఇవ్వడం ద్వారా అంగన్‌వాడీ సెంటర్లు బలోపేతం అవుతాయని కోరారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కారం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.పద్మ, కత్తి బుజ్జమ్మ, గీత, ఆర్.జయ, సురేఖ, కల్యాణి, ఏ.నాగమణి, సీహెచ్ పద్మజ, తిరుపతమ్మ, మారుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామార్ట్ తనిఖీ చేసిన అధికారులు



**వింజమూరు, జులై10, ప్రభాతవార్త :** వింజమూరులోని కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళామార్ట్‌ను బుధవారం రాష్ట్ర సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ మహిత, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డిలు తనిఖీ చేశారు. మార్ట్‌లోని స్టాక్‌ను పరిశీలించి సరుకులు, పంపిణీ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ని పొదుపు కార్యాలయంలో పొదుపు సంఘాల సిసిలు, విఒఎలు, సంఘబంధ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు నాసిరకం సరుకులు, అధిక రేట్లు గురించి అధికారుల దృష్టికి తెచ్చారు. సరుకులను బలవంతంగా పొదుపు సభ్యులకు కట్టబెట్టడం భారంగా మారిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచి లాభాల బాటలో నడుస్తున్న మార్ట్‌ను అధికారులు, సిబ్బంది సమన్వయ లోపంతో నిధులు గోల్ మాల్‌తో మార్ట్ నాలుగునెలల క్రితం మూతపడిందని ఇందుకు సంబంధించి విచారణ జరిపి ఎపిఎంను సస్పెండ్ చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తిస్థాయిలో జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. లాభాల్లో నడుస్తున్న మార్ట్‌ను మరలా ప్రారంభించి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో నే నాణ్యమైన సరుకులను కొనుగోలు చేసి బయట మార్కెట్ రేటుకంటే తక్కువతో సభ్యులకు అందజేస్తామన్నారు. మార్ట్ సక్రమంగా ఎలాంటి లోపాలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని పొదుపు సభ్యులకు వారు భరోసా కల్పించారు. రాష్ట్రంలో 51మార్ట్‌లున్నాయని ఒకటి, రెండు మార్టులు తప్ప అన్ని బాగా నడుస్తున్నాయన్నారు. జిల్లాలో వింజమూరు, కందుకూరు మార్ట్‌లున్నాయన్నారు. ప్రస్తుతం జరిగిన అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. పొదుపు సభ్యులు మాత్రం మార్ట్‌లో జరిగిన అవినీతిపై అధికారులు చర్యలు తీసుకుంటారని వేచి ఉన్నప్పటికీ వారిని నిరాశపరచినట్లు అయ్యింది. గతంలో సభ్యులచే నాసిరకం సరుకులను కొనిపించి అనేక విధాలుగా సభ్యులను మానసికంగా ఆందోళనకు గురిచేశారన్నారు. అధికారుల తనిఖీల్లో ఆ ఊసే ఎత్తకపోవడంతో సభ్యులు నిరాశచెందారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, డిపిఎం తిరుపతయ్య, కిషోర్, ఎపిఎం సురేష్, మార్ట్ అధ్యక్షురాలు హెస్తేరమ్మ, కార్యదర్శి బుజ్జమ్మ, మార్ట్ సిసి లాజర్, సిసిలు సునీత, లక్ష్మీకుమారి, పార్వతి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల రైతులను ప్రోత్సహించాలి



**వింజమూరు, జులై10, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ క్లస్టర్ పరిధిలోని ఉద్యానవన పంటల సాగురై తులను ప్రోత్సహించాలని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ. ఉపాధి హామీ పథకం ఎపిడి గాయత్రీ దేవి పేర్కొ న్నారు. బుధవారం ఎంపిడిఓ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హార్టికల్చర్ ఎఒలు ఒ.జయశ్రీ, షాహీర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ పరిధిలోని చిన్న, సన్నకారు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారుల సమన్వయంతో ఉద్యానవన పంటల సాగు రైతులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా క్లస్టర్ పరిధిలో 1450 ఎకరాలు ఉద్యానవన పంటల సాగు లక్ష్యమన్నారు. మండల స్థాయిలోని ఎపిఒలు ఉద్యాన, అగ్రికల్చర్ అధికారులతోపాటు సచివాలయ సిబ్బందితో కలసి రైతులకు అవగాహన కల్పించి మామిడి, బత్తాయి, జామ, నిమ్మ సాగు చేసేలా కృషి చేయాలన్నారు. ఈపంటలను సాగుచేసే రైతులకు సంవత్సరానికి 33వేల రూపాయల వంతున మూడు సంవత్సరాలు 99వేల రూపాయలను అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని చేరుకొని రైతులతో పంటల సాగుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఒలు శ్రీనివాసులు, చెంచయ్య, శ్యామల, బ్రహ్మయ్య, సుభాషిణి, క్లస్టర్ టిఎ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపేరుతో మొక్కలు నాటడం



**అనుమసముద్రంపేట, జులై10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని జడ్పీ హైస్కూల్లో అమ్మపేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.వి.ఎస్.ఎస్.శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి-2 డి.సాయిప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మపేరుతో మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈమేరకు విద్యార్థులు తమ తల్లులను పాఠశాలకు తీసుకువచ్చి మొక్కలను నాటారు. ఈసందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలని కోరారు. చెట్లను కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , సిఆర్‌ఎంటిలు, తల్లిద ంద్రులు పాల్గొన్నారు.

## పేట దర్గాలో అడ్డదిడ్డంగా దుకాణదారులు



**అనుమసముద్రంపేట, జులై10, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేటలోని శ్రీహజరత్ ఖాజారహమతుల్లా నాయబేరసూల్ దర్గా లోపల ప్రధాన దారికి ఇరువైపులా ఉన్న దుకాణాదారుల వ్యవహార శైలి రోజురోజుకి ఇబ్బందికరంగా మారింది. దర్గా ప్రధానగేటునుండిమసీదు వరకు దారికి ఇరువైపులా టెంకాయలు , పూజాసామాగ్రి విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేసి ఉన్నారు. ఈదుకాణాదారులు ఒకరిపై ఒకరు పోటీపై వారికి ఇచ్చిన దుకాణాల్లో కాకుండా ముందుకు పక్కకు జరిగి దర్గాలో ఉండే ఖాళీ స్థలం అంతా ఆక్రమించుకొని దర్గాకు వచ్చే భక్తులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దర్గా ప్రధానగేటు దగ్గర ఉండేటువంటి ఎటిఎం, పోలీస్‌ఔట్‌పోస్ట్ దగ్గర ఆక్రమించుకొని దుకాణాలు నడుపుతున్నారు. ముఖ్యంగా శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో మరింత ఇబ్బందులు పడాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. గతంలో ఒకటిరెండు దుకాణాలు మాత్రమే ఉండేవి వాటి సంఖ్యని మరిన్ని దుకాణాలను పెంచుతూ ముతవల్లి హయాంలో అడ్డగోలుగా సపైఊదుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో దర్గా నిర్వహణ జరుగుతున్న షాపులు మాత్రం యధావిధిగా నే కొనసాగుతున్నాయి. ఈషాపుల వలన భక్తులకు తీవ్ర అసౌకర్యంతోపాటు ఇబ్బందిగా మారింది. దర్గాలోఎంతో పవిత్రమతో స్వామివారి సమాధులపై సమర్పించే పూలను సైతం దర్గా ప్రధాన స్మశానం గేటు దగ్గరకింద పట్టలపై పరచి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం రొట్టెల పండుగ వస్తున్నందున ఏఎస్‌పేట దర్గా సందర్శనకు అధికసంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ దరుకాణాదారులపై చర్యలు తీసుకునేవిధంగా అధికారులు నడుచుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈవిషయంపై దర్గా ఇఒ మొహమ్మద్ హుసేన్‌ను వివరణ కోరగా ఆక్రమించుకన్న దుకాణాలను తొలగిస్తామంటున్నారేతప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకొనకపోవడం కొసమెరుపు. వక్ఫ్‌బోర్డ్ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

## ఉలవపాడులో పడకేసిన పారిశుద్ధ్యం



**ఉలవపాడు, జులై 10, ప్రభాతవార్త :** ఉలవపాడు రాజుపాలెం, భీమవరం గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం అభివృద్ధిపై చర్యలు చేపట్టలేదు. కొద్దిపాటి వర్షానికి గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారటంతో పాటు రోడ్డు పక్కన ఎరువు దిబ్బలు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**వలేటివారిపాలెం జులై 10, ప్రభాతవార్త :** అంగన్‌వాడీసిబ్బందితోపాటు ఆశావర్కర్లను సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వీరికి కనీసవేతనం రూ.26వేలుతో పే స్కేలు అమలు చేయాలని ఆయన కోరారు. బుధవారం మండల కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీ ఆశావర్కర్ల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల నేత జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొనిప్రసంగించారు. కేంద్రరాష్ట్రాలలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. నాయకులు వేదింపులను ఆపాలని అన్నారు. గత ప్రభుత్వం జూలై నెలలో జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్ బలోపేతానికి రూ.50కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. మరో నేత ఆర్ సరస్వతి మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ యాప్‌లను రద్దుచేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లుతో కూడిన వినతిపత్రాన్నితహసిల్దార్ నాగమల్లేశ్వరరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, జ్యోతి, అరుణ, సుజాత, పార్వతి, సంపూర్ణ, చెంచులక్ష్మి, నాగశిరోమణి, సుమలత, ఎల్‌పద్మ, లక్ష్మిరాజ్యం, రమాదేవి, వరలక్ష్మి, ఆశమ్మ, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు !

## పందుల పెంపకందార్లకు కమిషనర్ హెచ్చరికలు



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. బుధవారం రాత్రి కావలి మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపక ందార్లతో కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. పందులు కావలి పట్టణంలో తిరగకూడదన్నారు. పట్టణానికి దూరంగా వాటిని తరలించాలన్నారు. డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులు ప్రబలకుండా వుండేందుకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పందుల్ని పట్టణానికి దూరంగా తరలించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పందుల పెంపకందార్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఫెస్టివల్ కమిటీ నియామకం



**నెల్లూరు టౌన్, జులై 10, ప్రభాతవార్త :** నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సహకారం ఆదేశాల మేరకు నెల్లూరు దర్గామిట్టలోని బారా షహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ నియామకం జరిగిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు రొట్టెల పండుగ ఘనంగా జరనున్న నేపథ్యంలో ఈ పండుగకు వివిధ ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు, పర్యాటకులు హాజరవుతున్న దృష్ట్యా పండుగ ఏర్పాట్లు, పర్యవేక్షణ కోసం గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఫెస్టివల్ కమిటీని ఏర్పాటు చేసి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయించారని ఆయన పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ బారా షహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ పర్యవేక్షించేందుకు 70 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమానికి బుధవారం అధికారికంగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. ఈ మేకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్.ఖాదర్ చేతుల మీదుగా బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగ కమిటీ సభ్యులు నియామక ఉత్తర్వులను తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్, జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ అస్లాం, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు షేక్ మునీర్ భాష, సంయుక్తంగా అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెలుగుదుశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలకు సంయుక్తంగా వారు అభినందన కృతజ్ఞతలు తెలిపారు.

## అల్లూరులో నేను బడికి పోతా కార్యక్రమం




**అల్లూరు, జులై 10 ప్రభాతవార్త :** అల్లూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత (బోర్డు స్కూలు) పాఠశాల నందు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంఇవోలు రవీంద్ర, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో రవీంద్ర మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి విద్యా ప్రవేశంలో భాగంగా బడిలో చేరబోయే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను బడిలో చేర్చుట, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు, 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల విద్యార్థులు పాఠశాలలో వుండేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకుల (ఈఎంఆర్ఎస్) పాఠశాల విద్యార్థుల దర్నా.




**కొడవలూరు జులై 10 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రంగా పేరు ఉన్న ఆంధ్రరాష్ట్రం... అందులో శ్రీపొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లాలోని కొడవలూరు మండలం, చంద్రశేఖరపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడేన్షియల్ స్కూల్ నందు బుదవారం విద్యార్థులు తెలుగు బోధన ఉపాధ్యాయులు కావాలి అనే నినాదాని తేవనెత్తుతూ దర్నా చేసారు. ఈ దర్నా చేపట్టడానికి గల కారణం పీజీటీ, టీజీటీ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ శాశ్వత సిబ్బందిని గత నెల నియమించడం జరిగిందని. అయితే వారు పూర్తిగా హింది మాట్లాడేవారు కావడంతో, గ్రామీణ ప్రాతాల్లోని పిల్లలకు హిందీ రాకపోవడంతో, వారు బోధించే పాఠ్యాంశాలు పిల్లలకు అర్థంకాక, ఆంగ్లంలో బోదించే పాఠ్యాంశాలను హిందిలో బోధించడం వళ్ళ పిల్లలు వాటిని అర్థం చేసుకోలేకున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభాతవార్త వారితో మాట్లాడగా గత విద్యా సంవత్సరంలో ఉన్న బోధన సిబ్బంది పాఠ్యాంశాలను ఆంగ్లంలో బోధిస్తూ, పాఠ్యాంశాలలోని కఠిన పదాలు మరియు వాఖ్యాలను తెలుగు భాషలో భోదించడం జరుగుతుండేదని, అయితే ఈ విద్యాసంవత్సరం కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాశం ఆంగ్లంలో బోదిస్తూ వాటి అర్థలను, వాక్యాలను హిందీ బషలో బోధించడం జరుగుతుందని, దీని కారణంగా విద్యారులకు పాఠ్యాంశాలు ఏమి అర్ధ్థం కావటం లేదని అవేదన వ్యక్తం చేరు. సిబీఎస్ఇ సిలబస్‌ను బోదించడానికి అవసరమైన ఆన్‌లైన్ వనరులను వినియోగించ లేకున్నామని తెలిపార. 6వతరగతి నుండి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం వరకు 480 ఉన్నప్పటికి వాటిలో కేవలం 450 సీట్లు మాత్రమే భర్తి అయ్యాయి అని తెలిపారు. దీనికి కారణం తెలుగు భాషా ఉపాధ్యాయులు లేకపోవడంమే అని వీలైనంత వరకు అధికారులు స్పందించి వారికి తెలుగు ఉపాధ్యాలయులు కావాలని ధార్నా చేశారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఒగ్గు తిరుపతయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు బుధవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. అటువంటి సీనియర్ నేత మరణం పార్టీకి కూడా తీరని లోటేనన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నేతలు, తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలుకు జోలికొస్తే చూస్తూ ఊరుకోం -ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం జూలై 10, ప్రభాతవార్త :** తెలుగుదేశం కార్యకర్తల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మాచవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తల దాడిలో టీడీపీ కార్యకర్త అయ్యలరెడ్డి గాయపడి కందుకూరు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందు తున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చారు. దీంతో ఆయన బుధవారం ఏరియా వైద్యశాలకి వెళ్లి బాధితుడిని పరామర్శంచారు. అదేవిధంగా ఆటో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న శాఖవరం, బడేవారిపాలెం బాధితులను సైతం ఆయన పరామర్శించారు. క్షతగాత్రలకు చక్కని చికిత్స అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ గొడవలకు గల కారణాలను ఆరా తీశారు. పార్టీ కార్యకర్తల జోలికొస్తే సహించబోమని అన్నారు.

## బోగోలు-తిప్ప రోడ్డు మధ్య ముళ్ల పొదలు తొలగింపు



బిట్రగుంట, జులై 10 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు నుండి కప్పరాళ్ళతిప్ప వరకు రోడ్డుకు ఇరు వైపుల దట్టంగా పెరిగిన ముళ్ల పొదలను బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో వీటిని తొలగించారు. బోగోలు-తిప్ప మధ్య ప్రమాదాలకు నిలయమైన ముళ్ల పొదలు తొలగించాలని బుధవారం 'వార్త' దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం విధితమే. బోగోలు-తిప్ప రోడ్డుకు ఇరువైపుల ముళ్ల పొదలతో పాటు అరుంధతీయవాడ, యాదవపాలెంలో కూడా జెసిబి సహాయంతో ముళ్ల పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గనిపినేని నాగరాజు, ఆవుల సురేష్, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల ధర్నా




బిట్రగుంట, జులై 10 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం సిఐటియు మండల శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు తమ సమస్యలు కోసం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐటిడిఎస్‌ని బలోపేతం చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, తదితర సమస్యలతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు కార్యదర్శి నరహరి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తూరులో అదనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



బిట్రగుంట, జులై 10 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో ఇంటి విద్యుత్ కనెక్షన్లు, వీధి దీపాల కోసం అదనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని ట్రాన్స్‌కో ఎఇ తెలిపారు. కొత్తూరు గ్రామంలో ఇందుకు అవసరమయ్యే స్తంభాలు గురించి బుధవారం సర్వే నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విద్యుత్ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ సిబ్బంది ముందు ఏకరవు పెట్టగా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.

## సోమేశ్వరాలయాన్ని పరిశీలించిన ఎండోమెంట్ అధికారులు



**అనంతసాగరం, జులై10, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల శ్రీ సోమేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం స్టేట్ ఎండోమెంట్ సిఇజివిఆర్ శేఖర్ పరిశీలించారు. ఈసందర్భంగా గతంలో నివార్ తుఫాన్ తాకిడికి ఆల యం పూర్తిస్థాయిలో ధ్వంసం అయిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఆలయాన్ని పరిశీఇంచామన్నారు. ప్లాన్లు , ఎస్టిమేట్లు అన్ని పరిశీలించి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఎండోమెంట్ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప, గుంటూరు జోన్ డిఇ కోవూరు జనార్ధన్‌రావ్, ఇజల్లా ఎఇ మురళి, జిల్లా స్థపతి సురేంద్ర, జిల్లా దేవాదాయ శాఖాధికారి జె.శ్రీ నివాసరావ్, సోమేశ్వర దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే జీతాలు పెంచాలి



గుడ్లూరు, జులై 10, ప్రభాతవార్త ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ మేరకు జీతాలు పెంచాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయు అఖిల భారత పిలుపు మేరకు జులై 10వ తేదీన డిమాండ్స్‌డే పాటించమని పిలుపునిచ్చింది. అందులో భాగంగా గుడ్లూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయు మరియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ యూనియన్ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ సెంటర్లను బలోపేతం చేయాలంటే కేంద్ర బడ్జెట్‌లో 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా కార్మికులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. చావు తప్పి కన్ను లొట్టబోయిన సామెతగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కార్మికులకు ద్రోహం చేసి నాలుగు లేబర్ కోర్టులు జీవో తీసుకువచ్చింది దీనిని ఇప్పుడు అమలు చేయడం కోసం పూనుకుంటుంది. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసినట్లయితే కార్మికులకు సమ్మె చేసే హక్కు ఉండదు తన హక్కులు మొత్తం కూడా కోల్పోయి వీధిన పడే పరిస్థితి వస్తుంది అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం చొరువ తీసుకొని కేంద్రంలో మాట్లాడి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయించాలని ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాం. అనంతరం గుడ్లూరు డిప్యూటీ తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాలని, అంగన్‌వాడీలను ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసీడీఎస్ ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జులై నెల నుండి అంగన్‌వాడీలకు ఆశాలకు జీతాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లన్నీ రద్దు చేసి ఒకే యాప్ ప్రవేశపెట్టాలని, అంగన్‌వాడీలను బలోపేతం చేయడానికి ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు కాన్వెంట్లకు పంపకుండా అంగన్‌వాడీనే చేరే పద్దతుల్లో జీవో విడుదల చేయాలని మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఆందోళనకు సీపీఎం నాయకులు దామ కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, జి.స్టాలిన్ మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్షురాలు షేక్ పద్మజ, అంగన్‌వాడీ నాయకులు గీత, ఎస్‌కె అమీర్ నిషా, రమాదేవి, మరియా, లలిత, చిలకల మీనా, చిన్నమ్మాయి, భారతి, మంతు తులసి, ఎస్‌కె ఖాజాబి, జి.ఆదమ్మ, ఎం.దయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తిలో సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీలు ధర్నా



**దగదర్తి, జులై 10 ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలని దగదర్తి మండలంలోని అంగన్వాడీలు బుధవారం దగదర్తిలోని వెలుగు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .కార్యాలయం ముందు అంగన్వాడీలు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, తదితర సమస్యలతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.రాజకీయ నాయకులు మా మీద వత్తిడి చేయకుండా వుంటే మా పనులు సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఈ నెల 12వ తేది జంప్ రోప్ పోటీలకు ఎంపికలు

**కావలి రూరల్, జులై 10 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేది మధ్యాహ్నం 2 గంటలకు కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నందు సబ్ జూనియర్ జంప్ రోప్ పోటీలకు ఎంపికలు జరుగుతాయని నెల్లూరు జిల్లా జంప్ రోప్ సెక్రటరీ జి.మురళి ఈ ఎంపికలో పాల్గొనే విద్యార్థులు 14 సంవత్సరాలు వయసు కలిగి వుండాలని తెలిపారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు పుట్టిన తేది ధృవీకరణ పత్రం తీసుకురావాలని తెలిపారు. గవర్నమెంట్ ఎయిడెడ్, ప్రైవేట్ స్కూల్స్ కూడా ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా పరి షత్ బాలుర పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిరంజీవిని కానీ 8919036160 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి



నెల్లూరు టౌన్, జులై 10, ప్రభాతవార్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ మాధవి అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని ఆ బైండింగ్ హోప్ ట్రస్టు నిర్వహించిన న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాధలు, బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థిక సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆమె సూచించారు. సేవ చేయడం వరమని అది అందరి వల్ల కాదని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చట్టాలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఈ సమాచారం అందరికి అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ట్రస్టు చైర్మన్ నిర్మల్ కుమార్ 200 మందికి ప్రతి నెల ఒక్కొక్కరికి రూ.1500లు చొప్పున న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని అన్నారు. ట్రస్టు చైర్మన్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తన స్నేహితుల తోడ్పాటుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. బాధితులకు ప్రభుత్వం ఉచితంగా విలువైన మందులు అందజేస్తుందని బలవర్ధకమైన ఆహారం లేనట్లయితే ఈ మందులు పని చేయవని అందువల్ల తాము ఈ కార్యక్రమాన్ని మూడు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన అందరికి న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లు ఎంతమందికైనా అందజేసేందుకు ముందుకు వస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను అందజేశారు. డాక్టర్ కుసుమకుమారి, రెవరెండ్ డైవిడ్ విల్లింగ్టన్, జయ ప్రకాష్, విలియమ్స్, మరియమ్మ, దయాకృప, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి !



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ కావలి సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంకురోడ్డులో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు.బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రి నుంచి ట్రంకురోడ్డు మీదుగా ఈ నిరసన ర్యాలీ ఆర్డీవో కార్యాలయానికి చేరుకుంది. ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహనాబేగం మాట్లాడారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా కార్మికుల కోర్కెల దినోత్సవం జరుగుతుందన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి సెంటర్లను బలోపేతం చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. 42 రోజుల సమ్మె కాలంలో గత ప్రభుత్వం మినిట్స్‌లో అంగీకరించిన అంశాలపై జీవోలు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్, ఆశా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకూడదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాజకీయ వేధింపులకు,తొలగింపులకు స్వస్తి చెప్పాలన్నారు. సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా కాలంలో తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాల వల్ల కార్మికులు హక్కులు కోల్పోతారన్నారు. కార్మిక, ప్రజా ఉద్యమాలను అణిచివేసే అవకాశం వున్నందున ఈ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ కార్మికులుగా తీసుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్,డి.కృష్ణయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, హిమబిందు, ధనలక్ష్మి, ఆశా యూనియన్ నాయకులు వసుంధర, గాయత్రి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు తురక శీనయ్య, ఒంగోలు రమేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## సాధారణ సర్వసభ్య సమావేశనికి హాజర కండి

**చేజర్ల జులై 10 ప్రభాతవార్త :** మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 13 వ తేది మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపిడిఒ విజయలలితా తెలిపారు. 12 వ సాధారణ సమావేశంలో అజెండాలో వ్యవసాయం ,వైద్య ఆరోగ్యం, పారిశుద్ధ్యం, రోడ్లు పలు అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిదులు ,మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

## కురుగొండ్లని సన్మానించిన రవిచంద్ర



**నెల్లూరు, జులై 10, ప్రభాతవార్త - వైద్యం :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌ని నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే రామకృష్ణని బీద రవిచంద్ర సన్మానించారు.

## ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా పనిచేయాలి



**నెల్లూరు, జులై 10, ప్రభాతవార్త - వైద్యం :** రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారి సిబ్బంది పనిచేయాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి.విజయన్ పేర్కొన్నారు. బుధవారం విద్యుత్ భవన్‌లో నెల్లూరు టౌన్ నెల్లూరు రూరల్ అధికారులతో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారి సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ప్రధానంగా అంతరాయ రహిత సేవలు అందించాలని, ఏ అధికారి కూడా ఆలసత్వం వహించకుండా విధులను నిర్వహించాలని తెలిపారు. లో వోల్టేజ్ సమస్య ఉండకూడదని ఎక్కడైనా ఉంటే వెంటనే గుర్తించాలని తెలిపారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్స్‌కు క్రిపర్స్ అల్లుకుని ఉంటున్నాయని వెంటనే పెట్రోలింగ్ చేసి క్రిపర్స్‌ను తొలగించాలని ఆదేశించారు. ప్రతి ఒక్క అంతరాయం ముందుగా వినియోగదారులకు తెలియజేయాలని దినపత్రికలకు తెలపాలని, యూజ్ర మిత్రలో యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే మన ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, అలా పనిచేస్తే వినియోగదారుల దగ్గర మనకు, మన సంస్థకు అలాగే గవర్నమెంట్‌కు మంచి పేరు వస్తుందని తెలిపారు. 33 కెవి ఫీడర్స్ పెట్రోలింగ్ ఖచ్చితంగా చేయాలని పూర్తి చేసి రిపోర్ట్స్ సెంట్రల్ ఆఫీస్‌కు పంపాలని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మధు, కిరణ్, అశోక్, భాను నాయక్, సురేంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ జూనియర్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్, ఆఫీసర్స్, జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పడుగుపాడు నేతలు



**కోవూరు జూలై 9 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని బుధవారం పడుగుపాడుకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాఖీ ఆధ్వర్యంలో ఆమెను కలిశారు. కోవూరు మండలం పడుగుపాడు మొహర్రం కమిటీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు ఆమె హాజరు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్. ఫిరోజ్, మైనార్టీ కార్యదర్శి షేక్. అహ్మద్, ఎస్‌డీ గౌస్ బాషా, ఎస్‌డీ నన్నా, షేక్. షకీల్, షేక్ అక్తర్, షేక్ అన్వర్‌బాషా , తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాల నుంచి పారిపోతున్న విద్యార్థులు.



**కొడవలూరు జూలై 10 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు బోదించే భాష అర్థం కాక గురుకుల పాఠశాల నుంచి పారిపోతున్న విద్యార్థులు...!!కనీస మౌళిక సదుపాయాలు లేక ఉపాధ్యాయుల కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొటుంన్న గురుకుల పాఠశాలలు...!! గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌కుమార్ బుధవారం విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజీటీ, టీజీటీ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ శాశ్వత సిబ్బందిని గత నెల నియమించడం జరిగిందని. అయితే వారు పూర్తిగా హింది మాట్లాడేవారు కావడంతో, గ్రామీణ ప్రాతాల్లోని పిల్లలకు హిందీ రాకపోవడంతో, వారు బోధించే పాఠ్యాంశాలు పిల్లలకు అర్థంకాక, ఆంగ్లంలో బోదించే పాఠ్యాంశాలను హిందిలో బోధించడం వళ్ళ పిల్లలు వాటిని అర్థం చేసుకోలేకున్నారని అవేదన వ్యక్తం చేశారు. గిరిజన పిల్లలు ఆంగ్లంలో మాట్లాడం చూడాలని ఉందని అని తల్లిదండ్రులు చెప్పారని, అయితే వారికి నిరాశే మిగిలిందని అన్నారు. పాఠశాల సందర్శించడం వలన బోధన సమస్యతో పాటు, ముఖ్యంగా మౌళిక సదుపాయాల కొరత ఎక్కువగా ఉందని ఈ సమస్యలపై అనేక సార్లు పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసిన ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. కావున కొందరు పిల్లల తల్లిదండ్రులు పిల్లలను వారి స్థానిక ప్రాంతాలకు అనుకూలంగా ఉన్నా పాఠశాలలకు పంపుతున్నామన్నారు. 6వతరగతి నుండి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం వరకు 480 ఉన్నప్పటికి వాటిలో కేవలం 450 సీట్లు మాత్రమే భర్తి అయ్యాయి అని తెలిపారు. అయితే 14 సెక్షన్ల నిర్వహణకు కేవలం 11 మంది ఉపాధ్యాయులను కేటాయించడం వలన వళ్ళ విద్యార్థులకు చదువులో నాణ్యత దెబ్బతింటుందని అవేదన వ్యక్తం చేశారు. అయితే పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గురుకుల విద్యాలయాల్లో మెరిట్ టీచర్లను నియమించినా ... నియామకాలు పూర్తి పోవడంతో కనీస ఉపాధ్యాయులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భాషా ఇబ్బందులతో బాభపడుతున్న పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఉపాధ్యాయుల నియామకం జరిగేందుకు జనసేన పార్టీ తరపున కృషి చేస్తామని అంతేకాక డీఇవో మరియు కోవూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని వీలైనంత వరకు సమస్యను పరిష్కరించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌కుమార్, జనసైనికులు పాల్గొన్నారు.

## మంటకలిసిన మానవత్వం..మానసిక వికలాంగురాలిపై యువకుడి అత్యాచారం



**రాపూరు, జూలై10ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు అరుంధతీయవాడలో ఒక మానసిక వికలాంగురాలు(25)పై ఆదె కాలనీలో వుంటున్న ప్రేమ్ కుమార్ అనే యువకుడు అత్యాచారం చేశాడు. పుట్టుకుతోనే మానసిక వికలాంగురాలైన ప్రియాంకకు ఫించన్ రాకపోవడంతో ఆమె మేనత్త సదరన్ సర్టిఫికేట్ కోసం వెల్లగా ఆ సమయంలో ప్రేమ్ కుమార్ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మేనత్త ఇంటికి రాగానే భాదితురాలు జరిగిన విషయాన్ని మేనత్తకు చేపి విలపించింది. దీంతో భాదితురలి మేనత్త ఫిర్యాదు మేరకు కేసు నమొదు చేసిన పోలీసులు భాదితురాలికి రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఈ మేరకు కేసు నమొదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సిద్ధవరంలో జడ్.పి ఉన్నత పాఠశాలలో అతిసారపై అవగాహన



**సిద్ధవరం(రాపూరు), జూలై10ప్రభాతవార్త :** మండలంలోని సిద్ధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం అతిసార వ్యాధిపై అవగాహనా కార్యక్రమాన్ని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అతిసార వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అతిసార సోకకుండా అహారం తీసుకునే సమయంలో చేతులు పరిశుభ్రంగా వుంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా నాగేశ్వర రావు, హెల్త్ సూపర్‌వైజర్ లింగమూర్తి,ఆరోగ్యకార్యకర్త రజనీ, యం.ఎల్.హెచ్.పి శ్రీదేవి, పలవురు ఉపాధ్యాయులు, అశాలు,విద్యార్థులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**రాపూరు, జూలై10ప్రభాతవార్త :** ఎన్నో సంవ త్సరాలుగా చాలీ,చాలని జీతంతో పనిచేస్తున్న అంగ న్‌వాడీ వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగ న్‌వాడీ యూనియన్ నాయకులు ప్రమీలా, ఆసీ ఫాలు డిమాండ్ చేశారు. బుదవారం ఐసిడిఎస్ కార్య లయం నుండి పలువురు అంగన్‌వాడీ కార్య కర్త లు, సహాయకులు ర్యాలీగా తహశిల్దార్ కార్యలయానికి చేరుకోనిఅంగన్‌వాడీలకు పనికి తగ్గ వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ప్రభుత్వ ఉద్యోగులతో పాటు తమకు బీమా,ఆరోగ్య భద్రత కల్పించాలని తహశిల్దార్ వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ నాయకులు ప్రమీలా,ఆసీఫా,పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు వున్నారు.

## నగరంలో టిప్పుసుల్తాన్ విగ్రహం ఏర్పాటుచేయ్యాలి



**నెల్లూరు, జులై10 ప్రభాతవార్త-విద్య :** నగరంలో టిప్పుసుల్తాన్ విగ్రాన్ని ఏర్పాటుచేయ్యాలని అకిలపక్ష సమావేవంలో నేతలు పేర్కొన్నారు. బుధ వారం నగరంలోని స్థానిక టౌన్‌హాల్ రీడింగ్ రూంలో విగ్రహ ఏర్పాటుపై అకిలపక్ష పార్టీల సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు జియాఉల్‌హక్‌లు మాట్లాడుతు టిప్పుసుల్తాన్ విగ్రహ ఏర్పాటుకై కలెక్టర్‌ను కలిసనా ఫలితం లేకుండా పోయిందన్నారు. కొందరు బిజేపి నాయకులు టిప్పుసుల్తాన్ చరిత్రను వక్రీకరించి దేశ ద్రోహిగా పేర్కొనటం విచారకరమన్నారు. చిరిత్రను అవగాహన చేసుకోకుండా మాట్లాడటం మంచి పద్దతి కాదన్నారు. టిప్పు సుల్తాన్ ముస్లిం అయినందునే చరిత్రను మార్చే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. టిపు సుల్తాన్ దేశద్రోహి అని పేర్కొన్న ఆర్ఎస్ఎస్ నాయకులతో తాము చర్చకుసిద్దమని ప్రకటించారు. టిప్పు విగ్రహాన్ని ఏర్పాటుచేసేవరకు తాము ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం జిలా అధ్యక్షులు శానవాజ్, ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు అజీజ్, దిశాప్రోటెక్షన్ జిల్లా కార్యదర్శిసోను, కాంగ్రెస్ నాయకులు సీమ, ఉమర్, హసన్,ఆవాజ్ నాయకులు బాష, రిజాయ్, బాబా, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయ్యాలి




**నెల్లూరు, జులై10 ప్రభాతవార్త-విద్య :** నానాటికి దీన స్థితిలో బ్రతుకుతున్న నేత కార్మికులకు ఆదుకునేందుకు ఏర్పాటుచేసిన చేనేత కార్మిక రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయ్యాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మికసంఘం రాష్ట్ర నాయకులు పముజుల దశరథ రామయ్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్ధానిక సంతపేట సిపిఐ ప్రధాన కార్యాలయంలో చేనేత కార్మిక సంఘ రాష్ట్ర సమితి సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. చేనేతకారుల బ్రతులకు నానాటికి దుర్భరంగా తయారౌతున్నాయన్నారు. సరైన ఉపాది, బృతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. దీనిని నివారించేందుకు పేర్పాటుచేసిన 11 చట్టాలను కఠినంగా అమలు చేయ్యాలన్నారు.ప్రతి నేత కార్మికుని కుటుంబానికి 250 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. మూడు సెంట్ల భూమిలో నివాస స్థలంతోపాటూ మగ్గం ఏర్పాటును కూడా ప్రభుత్వమే కల్పించాలన్నారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు, ఆపోకు తక్షణం ఎన్నికలు నిర్వహించాలని, చేసేత వస్తువులపై ఉన్న జిఎస్టీని ఎత్తి వేయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలోని ఆప్కో స్థలం 6.90 సెంట్ల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కరోనా సమయంలో నేత కార్మికులు ఆప్కోకు సుమారు 212 కోట్ల రూపాలయ మాసు కలను తాయరు చేసి ఇచ్చారని, నేటీకి ఆ నిధులు విడుదల కాలేదన్నారు. పై నిర్ణయాలను సంగ ఏకగ్రీవంగా అమలు చేసేందుకు ముందుకు రావటం సంతోషమని, తమ న్యాయమైన సమస్యల సాధనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళణ చేపడాతమన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లల మర్రి నాగేశ్వరారవు, బుగేడి మాధవస్వామి, కట్టా మేమ సుందర్‌రావు, మముజుల హరి, మెదుగుల పార్థసారధి, వి.రామరాజు, దామా అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో శీనానాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ నాయుడు



**కావలి రూరల్, జులై 10 ప్రభాతవార్త** కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనానాయక్ జన్మదినం సందర్భంగా ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి ఆయనను దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందిస్తూ ఉన్నతాధికారులు, సహ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మన్ననలు పొందుతూ ఎప్పటికప్పుడు ప్రజల రెవెన్యూ సమస్యలు తీరుస్తున్న మంచి అధికారి కావలి ఆర్డీవో శీనానాయక్ జన్మదినం సందర్భంగా ఆయనను సత్కరించడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో రానున్న రోజుల్లో మరెంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.







## ఏరువుల దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలు



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకపాలక పంచాయితీలో ఉన్న ఎరువులు ,పురుగు మందుల దుకాణాలపై బుధవారం వ్యవసాయాధికారులు,విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో పలు రికార్డులు పరిశీలించి నాణ్యమైన ఎరువులు రైతులకు అందజేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. కల్తీఎరువులు రైతులకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈదాడులలో కనిగిరి ఏడిఎ ఏ.వి రమణ, ఏడిఎ నరసోజిరావు, విజిలెన్స్ సి.ఐ సుధాకర్‌రెడ్డి, కోవూరు ఏడి సుజాత, బుచ్చి వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి,,అధికారులు పాల్గొన్నారు.










## పూర్వ విద్యార్థికి చిరు సత్కారం



**వింజమూరు, జులై10, ప్రభాతవార్త :** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి తిప్పిరెడ్డి శ్రీనును బుధవారం ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.మాల కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి-ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు శ్రీను బాలుర ఉన్నతపాఠశాలలో 6వ తరగతి నుండి ఎంతో చురుకుగా విద్యాపాఠవాల్లో ప్రతిభకనపరచేవాడని, 8వ తరగతిలో ఎన్ఎంఎంఎస్ పరిక్షలో ప్రతిభను చాటి సంవత్సరానికి 12వేల రూపాయలు అందుకున్నాడన్నారు. 10వ తరగతిలో 10కి10జిపిఎస్ సాధించి అప్పటి జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు నుండి ప్రతిభా అవార్డు అందుకోవడంతో పాటు ప్రభుత్వ పురస్కారం 25వేల రూపాయలను అందుకొని నూజివీడులోని ఐఐటిలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో బెస్ట్ గోయింగ్ అవుట్ స్టూడెంట్ అవార్డును అందుకున్నాడు. ఈ ఏడాది గేట్ పరిక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 254వ ర్యాంక్ సాధించి ఢిల్లీ ఐఐటిలో ఎంటెక్ సీటు సాధించి ఎన్‌పిసిఎల్‌లో శాస్త్రవేత్తగా ఎంపిక య్యాడన్నారు. ఈసందర్భంగా శ్రీను వింజమూరుకు రాగా తమ పాఠశాల విద్యార్థి కి చిరుసత్కారం చేసి సహచర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడం సంతోషకరమన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా అదే బాటలో నడవాలని వారు కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తూ వారు స్టడీ అవర్స్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తకపఠనమే కాకుండా లోక జ్ఞానాన్ని అందిస్తూ, సాంకేతిక నైపుణ్యాన్ని అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారన్నారు. శాస్త్రవేత్త శీనుకు గతంలో ఈపాంశాలలో పనిచేసిన శివకోటారెడ్డి గైడ్‌గా వ్యవహరించి శ్రీను ఉన్నత శిఖరాలు అందుకోవడంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపా













## రైతులను ఇబ్బందులు పెట్టే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తాం

**కలిగిరి, జూలై10, ప్రభాతవార్త;** ఎరువులు, విత్తనాల విషయంలో రైతులను ఇబ్బంది లుకు గురి చేసిన ఏ ఎరువుల డీలరునైనా ఫిర్యాదులు వస్తే వారి లైసెన్స్‌లు రద్దుచే యడం జరుగుతుందని విజిలెన్స్ అధి కా రులు తెలిపారు. బుధవారం అగ్రికల్చర్ అధికారులు, విజెలెన్స్ అధికారులుకలిగిరిలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశా రు. ఈ సందర్భంగా ఎరువుల నాణ్యత, పు రుగుమందులు, రైతులకు ఇచ్చే విత్తనాలదు కాణాల్లోనూ అనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుకాణాలకు వచ్చే రౌతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు అందజేయాలన్నారు. రైతులుకూడా వస్తువులు కొన్న వెంటనే తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. రైతులను ఇబ్బందులు కలగజేసే ఏదుకాణదారుడైనా లైసెన్సులు రద్దుచేయడం జరుగుతుందన్నారు.



ఈకార్యక్రమంలో విజిలెన్స్ సిఐ సుదాకర్‌రెడ్డి, ఎడిఏఇవి. రమణ, జెడిఏ నరసోజిరావు, అగ్రికల్చర్ ఎడిఎరామిరెడ్డి, కలిగిరి ఎఇ, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి జన్మదినోత్సవం,గ్రామంలో మొక్కల మహోత్సవం



**చేజర్ల జులై 10 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ,ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గ్రామాలలో ఆయన అభిమానులు టిడిపినాయకులు,కార్యకర్తలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వృక్ష సంపద ఆవశ్యకతను గుర్తించిన ఆనం అభిమానులు ఈ నూతన విధానాన్ని చేపట్టడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రమైన చేజర్లలలో తెలుగుదేశం పార్టీనాయకులు సొసైటీ అధ్యక్షులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతే కాకుండా మండలంలో కొన్నిగ్రామాలలో తెలుగుదేశం అభిమానులు మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, టిడిపి మండల అద్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి, బిజెపి మండలాద్యక్షులు గుండాల విజయ బాస్కర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, బిజెపి నాయకులు వెంకట రామానాయుడు, టిడిపి నాయకులు బోదళ్ళ పెంచలరెడ్డి, అరవ గోపిరెడ్డి, ఎస్‌సిసెల్‌నాయకులు సోమవరపు హరజత్తయ్య, ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.




## సంగంలో అట్టహాసంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



**సంగం జులై 10 ప్రభాతవార్త** సంగం మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి జన్మదిన వేడుకల బుధవారం అట్టహాసం టిడిపినాయకులు, అభిమానులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సంగం బస్టాండ్‌సెంటర్‌లో భారీ కేకు కట్ చేసి తెలుగుదేశం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి ఆనంకి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమలో సీనియర్‌నాయకులు గంగపట్నం చంద్రశేఖరయ్య, గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవీంద్రరెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, మెట్టు విజయకృష్ణారెడ్డి, కె. శేషయ్య, బాబు, కాకు వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాస్‌చౌదరి, గునుపూడి గిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన వెలుగోటి



వింజమూరు, జులై10, ప్రభాతవార్త : వింజమూరు తాలూకా వింజమూరు, కొండాపురం, కలిగిరి మండలాల గెజిటెడ్, నాన్ గుజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెలుగోటి మధు ఉదయగిరి మాజీ ఎమ్మెలే య్ కంభం విజయరామిరెడ్డిని వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి ఉద్యోగుల సమస్యలను చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిజిఓఎస్ సభ్యులు పాల్గొన్నారు